
# కోరిక

జంపాల మురళీకృష్ణ



బస్సు వేగంగా నడుస్తుంటే మనసు అంతకంటే వేగంగా, ఎప్పుడెప్పుడా గమ్యం చేరాలి! అని పరుగుతీస్తుంది. సన్నటి వర్షం 'జల్లు' ముఖం మీద పడేసరికి కిటికీ అద్దం వేసేశాను.

సాయంత్రానికల్లా పద్మనాభం గాడ్ని కలుసుకోవచ్చు. రాత్రికి ఎరేంజ్ చేసెయ్యగలడు. నిజంగా వాడు అసాధ్యుడే. చాలాగా గిరిగీసుక్కూచునే మనుషులు నిజంగానే ఎప్పుడూ పైకి రాలేరు. పద్మనాభం, నేనూ చిన్నప్పటినుంచీ స్నేహితులమే.

**ఆ అనుభవం కోసం క్షణమో యుగంగా గడిపిన అతను చివరి క్షణంలో తీసుకొన్న నిర్ణయం...!?**

యస్సెల్సీ తప్పినా అపారమయిన తెలివి తేటల్ని పెట్టుబడిగా పెట్టి వ్యాపారంలో లక్ష్మీపుత్రుడు కాగలిగాడు, నేనేమో యస్సెస్సీ వరకూ దూసుకెళ్ళి సైంటిఫిక్ ఆఫీసరు స్టేషన్లో ఆగిపోయాను. పద్మనాభంగాడి పెళ్ళికి వెళ్ళాను కాకినాడ. మళ్ళీ ఇదిగో ఇప్పుడే. ఈ రెండేళ్ళ నుంచీ ఉత్తరాల్లో రమ్మని ఊదర గొడుతున్నా ఉద్యోగ పరిస్థితులు వల్ల పోలేక పోయాను. ఇన్నాళ్ళకి ఆఫీసు బిల్సు పుణ్యమా అని చేతి చమురు లేకుండా వెళ్ళగలిగే అదృష్టం కలిగింది.

దానికి తోడు పద్మనాభం గాడు వాడి అనుభవాల అనుభూతుల్ని అందంగా పేర్చి రాసిన ఉత్తరాలు నన్ను నిలువ నీయలేదు. సీత కూడా పురిటికి వెళ్ళటంతో పెళ్ళయిన బ్రహ్మచారిగాడిగా వేగిపోతున్న నాకు ఈ ప్రయాణం చంద్రమండల యాత్రకంటే గొప్పగానే అనిపిస్తుంది. అందుకే అదనంగా మరో నాల్రోజులు సెలవు పెట్టి బయల్దేరాను.

అంతకంతకూ వర్షం పెరిగి పోవటంతో ప్రయాణం అనుకున్న దానికన్నా చాలా ఆలస్యం అయ్యింది. కాకినాడ చేరేసరికి రాత్రి బాగా పొద్దు పోయింది. జోరున కురిసే వర్షంలో పద్మనాభం రెయిన్ కోటుతో నాకోసం ఎదురు చూస్తున్నాడు.

"హలో శశీ!.." అమాంతంగా వచ్చేశాడు.

"హాయ్!...బాగా ఆలస్యమైందిరా! సారీ! సాయంత్రం నుంచి ఇక్కడే వున్నావా?"

"అవున్రా! ఈ వర్షానికి బస్సు మధ్యలో ట్రబులిచ్చిందేమో అనుకుంటున్నా" అంటూ చెయ్యి పట్టుకుని, తన భుజం మీది రెయిన్ కోటు అందించాడు. "రెండు రెయిన్ కోట్లు రెడీ చేశావే!" అన్నాను నవ్వుతూ. "ఈ వర్షం చూసి, నీ కోసం మా పక్కింటి సుబ్బారావుది తెచ్చాన్రా"

వాడి స్కూటరు మీద ఇంటికి వెళ్ళేసరికి వర్షం కాస్త నెమ్మదించినా చలిగాలి వుండి, వుండి రివ్వున వీస్తుంది. కారియర్ విప్పుతూ అన్నాడు పద్మనాభం. "ఒరే బావా! నువ్వు సాయంత్రానికల్లా వచ్చేస్తే ఈ రాత్రి మంచి రంజుగా వుండేదిరా!"

"ఫర్లేదులే! నీ ఆవిడ కాన్పు కెళ్ళిందన్నావ్? ప్లస్సా, మైనస్సా?" అడిగాడు.

"ఇంకా ఏంలేదురా! పదిరోజుల్లో తెలుస్తుంది బహుశః!"

"నాకు మళ్ళీ మైనస్సేరా నాల్రోజులైంది." అన్నాడు కారేజీ గిన్నెలోని కోడి ముక్క నములుతూ.

"మరి ఈసారితో ఆపేస్తావా?" సిగరెట్ పొగ గట్టిగా లాగి అడిగాను.

"లేదురా, ఇంకోసారి ట్రై చేద్దామని..

అయినా నిజనెప్పుడికి ఇంతేరా! ముందన్నీ మైనస్‌లూ, చివరి కొకటే ఒక్క ప్లస్. ఏమంటావున శోభనాద్రివి మూడు అంతేగా!" అన్నాడు.

చిన్నగా నవ్వి "ఇంకా ప్లస్సూ, మైనస్ లేవ్రా వాళ్ళ తరం నాటికి తినలేని మిగలక పోవచ్చు" అన్నాను.

తినడం పూర్తయింది.

భోజన సౌఖ్యం బాగానే వుంది. ఇల్లాలు లేకపోయినా, మా పద్మనాభంగాడి భోజనానికి మాత్రం లోటు లేకుండా వుండేట్లు అన్ని ఏర్పాట్లు చేసే వుంచింది. సుష్టుగా తిని మెత్తటి పరుపు మీద నడుం వాల్చి సిగరెట్ ముట్టిస్తుంటే పద్మనాభం గాడు "ఒరే బావా.. సారీ! రా... నువ్వేమో మందుకొట్టవు. మిగతాది ఏర్పాటు

చేద్దామంటే నువ్వేమో ఆలస్యంగా వచ్చావు. రేపు తప్పకుండా ఎరేంజ్ చేస్తారా!'' అన్నాడు. ''సర్లే.. సర్లే.. అలాంటి వేం ఒద్దు'' అంటూ ఓ మొహమాటపు నవ్వు నవ్వి ''ఇంక పడుకో'' అన్నాను.

వాడు బలవంతంగా లేచి కూర్చుని ''ఆహా.. అలాక్కాదు.. నీకు ఉత్తరాల్లో రాసిందంతా అబద్ధమని అనుకోవూ.. ఒరే.. నేను ఫూల్ని కాదురా.. రేపు తప్పకుండా..''ఇంకా వాగుతుంటే బలవంతాన వెనక్కి నెట్టి దుప్పటి కప్పాను. చలి చలి వాతావరణం, పుష్టిగా భోజనం. వెచ్చటి దుప్పటి, పగలంతా అలసిన శరీరం ఇన్ని అనుకూల శక్తులువున్నా నిద్రా దేవి దరి చేరలేదు. ఆశించిన కోరిక అందలేదు అనే బాధ ఎక్కడో సుడి తిరుగుతుంటే తియ్యని బాధతో అలాగే దొర్లుతూ ఎప్పటికో నిద్ర పోయాను.



ఉదయం లేచి చక చకా పన్లు ముగించుకుంటుంటే పద్మనాభం కూడా లేచి ''ఒరే! నువ్వు నీ పన్లు చూసుకొని రా! నేను సాయంత్రం లోపే చేరతాను కొంపకి. ఎందుకైనా మంచిది డూప్లికేట్ కీ తీసుకెళ్ళు అన్నాడు'' బ్రష్ చేసుకుంటూ.

ఆ రోజు అనుకున్న దానికంటే పన్లన్నీ చాలా చక చకా అయిపోయాయి. రావాల్సిన బిల్లుల తాలూకు చెక్కులు తీసుకుని మధ్యాహ్నం ఐదు గంటల కల్లా ఇల్లు చేరాను. పద్మనాభం గాడు ఇంకా రానే లేదు. కొంచెం టీ పెట్టుకు తాగి సిగరెట్ కాలుస్తూ పేపర్ చదువుతుంటే వచ్చేశాడు. ''లక్కీ ఫెలో! మంచి ఛాన్సు కొట్టావురా!''అంటూ నాచేతిలో సిగరెట్ లాక్కుని దమ్ము లాగాడు. నేను ఆశ్చర్యంగా మొహం పెట్టాను.

''అవున్రా! మంచి ఫామిలీ లేడీ! చాలా రేర్‌గా తగుల్తుంటారు. ఏవో ట్రబుల్స్ వల్లగానీ.. వాళ్ళకి ఇదేం వృత్తి గాదు. నీ లక్ బావుండి ఇవాళ అలాంటి ఛాన్సు దొరికింది. 7 గంటల కల్లా వచ్చేస్తుందిలే'' అంటూ కన్ను కొట్టాడు.

అప్పటికే నా ముఖంలోకి రక్తం చిమ్మి ఎర్రబడి వుండొచ్చు. గొంతు పూడిపోతే బలవంతాన పెగిల్చి ''ఇక్కడికా'' అన్నాను.

వాడు పెద్దగా నవ్వి ''యస్.. మాన్.. ఇక్కడికే.. అసలే పిరికి వాడివి. బయట ఎక్కడైనా అయితే ట్రబుల్స్ ఎదుర్కోవాల్సి వస్తే గుండాగి ఛస్తావ్. అందుకుని ఇక్కడే'' అని ఆగి ముఖం చూసి ''డోంట్ ఫీల్ నెర్వస్‌మాన్'' అంటూ వీపు తట్టాడు. నేను మాట్లాడకుండా కూర్చున్నాను. సన్నటి ప్రకంపనం బయలుదేరి శరీర మంతా ప్రసరించింది. అది కప్పి పెట్టే ప్రయత్నంలో సిగరెట్ ముట్టించాను. పద్మనాభం లేచి లోపలకి వెళ్లాడు. మనసంతా గజి బిజిగా వుంది. చూస్తూ వుండగానే వర్షం మొదలై క్షణాల్లో పెరిగి పోయింది. వీస్తున్న చల్లటి గాలికి కొంత రిలీఫ్ కలిగింది. పద్మనాభం హీటర్ వేసినట్లున్నాడు. స్నానానికి రమ్మని పిలుస్తున్నాడు. నెమ్మదిగా లేచి స్నానం చేశాను. ఈ లోపు పద్మనాభం కారేజి తెచ్చి పెట్టేశాడు. నేను లుంగీ కడుతుంటే వాడు రెయిన్ కోటు తొడిగి మళ్ళీ ప్రయత్నం చేస్తుంటే ''ఎక్కడికిరా!'' అన్నాను.

''నే బయటికి వెళ్తున్నారా! రాత్రికి రానులే! ఎంజాయ్!'' అంటుంటే గభాల్న ''ఒద్దు.. ఒద్దు.. వుండు'' అన్నాను కంగారుగా.

వాడు పకాల్న నవ్వి, ''ఒరే బావా! నువ్వు ఎంత రిజర్వుడు పర్సనో నాకు తెలుసు. నీకు ఫ్రీగా వుండాలనేరా! డోంట్ ఫీల్ ఎబౌట్ దట్ ఓ.కే. గుడ్ నైట్ అండ్.. అంటూ వెళ్ళి పోయాడు.

నిజమైన మానసిక ఘర్షణ అంటే ఎలా వుంటుందో అప్పుడే తెల్సింది. నాకేదో సెక్సనుభవం కొత్తని కాదు. అయితే భార్యకాకుండా పరాయి స్త్రీతో.. కొంత నిజాయితీ మనస్తత్వం వున్నా ఎక్కడో అరాచక శక్తి కూడా వుందేమో అది ఇలా ప్రేరేపిస్తుందేమో! లేకపోతే ఇలా పద్మనాభం గాడి ఉత్తరాలకి బలైపోనుగదా! ఏడుగంటలు దాటి పది నిముషాలైంది. బహుశః ఈ వర్షానికి ఇక రాదేమో అనుకుంటే రిలీఫ్ గానూ వుంది. ఏదో బాధగానూ వుంది. చెప్పలేని విచిత్ర భావన.

అప్పుడే గేటు ముందు రిషా ఆగింది. మొదటిగ చిన్న పూలగొడుగు విచ్చుకుని బయటపడి తన క్రింద ఓ సుకుమారికి రక్షణ ఇచ్చింది. ఆమె నెమ్మదిగా గేటు తెరిచి లోపలికి వస్తుంది. నేను కంగారుగా తలుపు తెరిచి అటూ ఇటూ చూశాను. పక్కఇళ్ళ తలుపలన్నీ వర్షానికి భయపడి మూసుకునే వున్నాయి. ఆమె మెట్లెక్కి లోపలికి వచ్చింది. తెల్లటి ట్యూబులైటు కాంతి ఆమె తడిసిన చేతిపై పడి ప్రతి ఫలిస్తోంది. ఆమె నెమ్మదిగా గొడుగు మడిచి క్రింద వుంచింది. అప్పుడు చూశానామెని. మొగ్గ వేసిన దానిమ్మ చెట్టులావుందామె. ప్రశాంత శరత్ పౌర్ణమిలా వుందామె. గంభీర

**నరనరాల్లో సాగర తరంగాల్లా ఎగసిన రక్తం రివ్వుమని మళ్ళీ గుండెను చేరుతున్న సవ్వడి...**

ప్రవాహంలా వుందామె. నన్ను చూసి చిన్నగా నవ్వింది.

''పద్మనాభం గారు లేరా?'' అంది.

చిన్న గుటక వేసి ''లేరు! బయట కెళ్ళాడు'' అన్నాను. ఏక, బహు వచనాల్ని కలిపేస్తూ.

''కూర్చోండి!'' అన్నాను మళ్ళీ.

ఆమె కూచుంది. హరివిల్లు ఆకాశ సింహాసనం అధిష్ఠించినట్లు కూచుంది.

నేను తలుపు గడవేసి మెల్లిగా ఇకిలించి ''జల్లు లోపలకి వస్తుంది'' అన్నాను.

నా మాటలు నాకే అసందర్భంగా వున్నాయి.

ఆమె మాట్లాడలేదు. మళ్ళీ నేనే అన్నాను. ''భోం చేద్దాం!''

''అబ్బే వద్దండీ! నా భోజనం అయ్యింది. మీరు కానివ్వండి'' అంది:

నేను లేవక పోవడం చూసి తనే లేచి ''రండి! నేను వడ్డిస్తాను'' అంటూ చొరవగా కిచెన్ వైపు వెళ్ళింది. ఈ ఇల్లు ఈమెకు పరిచితమైనట్లే వుంది. పద్మనాభం గ్రంధసాంగుడే గదా!

మొహమాట పెట్టి మరీ ఎక్కువ తినిపించిందామె. లేచి బెడ్ రూం వైపు వెళ్తుంటే చిన్నగా నవ్వి ''కొంచెం ఆగండి'' అంది. నేను సిగ్గుతో తలవంచటం చూసి కాబోలు ''మీరు మరీ బిడియస్థుడిలా వున్నారే'' అంది.

నేను మొహ మాటపు నవ్వే సమాధానంగా ఇచ్చి బెడ్ మీద పడ్డాను.

ఆమెతో కొంత కొత్త తీరి కావచ్చు, భయం తగ్గింది. శరీరం తియ్యగా మూల్గుతుంది. ఆమెకోసం ఎదుర్చూస్తూ కూర్చున్నాను, దాదాపు పావుగంట తర్వాత వచ్చిందామె. అందంగా నవ్వింది. మందారాల జల్లు కురిసినట్లు నవ్వింది

నాలోని పిరికి పురుగుని గుర్తించి కాబోలు తానే చొరవ చేసి మంచం మీద కూర్చుని నన్ను దగ్గరకు తీసింది. మత్తయిన గమ్మత్తు సుగంధం ఆమె దగ్గర. నిజంగా ఆమెది అద్భుత సౌష్ఠవం. మన్మధుని వింటి వంపులా వంగిన ఆమె దేహం నాలో తాపం పెంచింది. చేతులు ఆమె చుట్టూ పెనవేసి బలంగా అతి బలంగా ఆమెని నాకేసి అదుముకున్నాను. అప్పటి వరకు నాలోవున్న సంశయాలన్నీ పటాపంచలై పోయాయి. ఇప్పుడేం గుర్తులేవు. ఒకటే ఒక ధ్యేయం. ఆమే నాగమ్యం. ఇంతకు ముందటి ఆలోచనలన్నీ ఆమె లోచనాల్లో చిక్కుకుని నశించాయి. మత్తుగా ఆమె పెదవిని కొరికాను. సుతారంగా విడిపించుకొందామె. నగ్నమైన నా వక్షాన్ని చూసుకోగానే సిగ్గుపడి, ఆ సిగ్గు పారద్రోలటానికై ఆత్రంగా ఆమెని చుట్టేశాను. ఆ తమకంలో మిగులు వస్త్రాలు మానుండి ఎప్పుడు వేరు పడ్డాయో కూడా తెలీదు. మెత్తని ఆమె వక్షం హత్తుకుపోతుంటే జివ్వుమనే నరం కాల్చుకు ఆగలేక ఆత్రంగా క్రిందికి జారి అద్భుతమైన కంఠం వంపు నుంచి మలుపు తిరిగి అత్యున్నత శిఖరాలు ఎక్కి మొరటైన నా ముఖాన్ని కైపుతో అదిమితే... ఒక్కక్షణం ఝల్లుమని విద్యుద్ఘాతం తగిలిన అనుభూతి, నరనరాల్లో సాగర తరంగాల్లా ఎగసిన రక్తం రివ్వుమని మళ్ళీ గుండెకు చేరుతున్న సవ్వడి. శరీరంలో శక్తిని బలవంతాన తోడిపోస్తున్న భావన. గుండె చేసే బరువైన శబ్దం మెదడు మీద పడుతున్న అనుభూతి.

ఆశ్చర్యంగా చూస్తున్న ఆమె నుండి విడి వడి చేత్తో ముఖం తుడిచి చూసుకొన్నాను. అవును.. నా ఊహ తప్పు కాదు. నా పెదాలపై ఓ తల్లి వక్షం స్రవించిన అమృత క్షీరం. ఆమె నుండి చటుక్కున విడివడి, గదిలోంచి వరండాలోకి వచ్చాను. వర్షం తగ్గు ముఖం పడుతోంది. వాతావరణం ప్రశాంతత సంతరించుకుంటోంది. వాతావరణమే కాదు.. నామనసులో కూడా!

కొద్ది క్షణాల తర్వాత, నెమ్మదిగా లోపలికి నడిచాను.

చార్జీలకు తప్ప నా దగ్గర వున్న మిగతా డబ్బు ఆమె చేతిలో పెట్టి ''ముందనుకున్నట్లుగా వ్రాలోజులు వుండకుండా, చెప్పకుండా వెళ్తున్నందుకు క్షమించమని'' ఉత్తరం వ్రాసి పెట్టి, బట్టలు తొడుక్కుని సూట్‌కేస్‌తో బయటకి నడిచాను, విస్మయంగా ఆమె వేపు జాలిగా చూస్తుంటే..!

★